# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం     తెలుగు పత్రిక

సంపుటి :01   సంచిక :45   సోమవారం   10-11-2025   పేజీలు:4   వెల:2/-



క్రైం కౌంటర్ NEWS
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్చార్జీలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించండి



వేలకోట్లతో జూబ్లీహిల్స్ ను అభివృద్ధి చేసుకోవచ్చు ....
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు .

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ: - పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేశారు.హరీష్ రావుకు, టిఆర్ఎస్ నేతలకు మతిభ్రమించి అవాకులు చవాకులు పేలుతున్నారు.యూసఫ్ గూడలో విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు .అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వేల కోట్లతో అభివృద్ధి పనులు చేసుకునే అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన యూసుఫ్ గూడా లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నవీన్ యాదవ్ స్థానికుడు, మంచి సేవకుడు, ఈ పదవి ఉన్నా లేకున్నా స్థానికంగా సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టిన వ్యక్తి అని డిప్యూటీ సీఎం వివరించారు. నవీన్ యాదవ్ బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలను నమ్మి ఆచరించే వ్యక్తి అని తెలిపారు. నవీన్ యాదవ్ ను గెలిపించుకుంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారా మంత్రులందరినీ సమన్వయం చేసుకొని నవీన్ యాదవ్ వేలకోట్ల నిధులతో మురికివాడలతో ఉన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న తపన, సత్తా, సంకల్పం ఉన్న యువ నాయకుడు నవీన్ యాదవ్ అని తెలిపారు. అటువంటి యువకుడిని గెలిపించుకోవడం ద్వారా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వసతి, రేషన్ కార్డులు వంటి పనులు వేగంగా పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున నవీన్ యాదవ్ ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలను విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసారని డిప్యూటీ సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సుమారు 100 కోట్లతో కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోనే అభివృద్ధి పనులు చేపట్టింది అన్నారు. అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్, దళితులకు మూడు ఎకరాలు వంటి గొప్ప గొప్ప కార్యక్రమాలు చేపడతామని భ్రమలు కల్పించిన బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పరిపాలించి ఏ ఒక్క హామీని పూర్తి చేయలేదని విమర్శించారు. అధికారం కోల్పోయి ఇప్పుడు మతిభ్రమించి అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. పేద మధ్యతరగతి వర్గాలకు మేలు జరగకుండా విఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. హరీష్ రావు సీనియర్ నాయకుడు 10 సంవత్సరాలు మంత్రిగా పనిచేశారు ఆర్థిక శాఖ కూడా నిర్వహించారు ఆయన బ్యాలెన్స్ కోల్పోయి మాట్లాడుతున్నారు అని అన్నారు. ఢిల్లీలో తనకు ఇల్లు ఉందో లేదో అందరికీ తెలుసునని అన్నారు. ఐటీ రైట్ అధికారికంగా జరుగుతాయి అందరికీ తెలిసే జరుగుతాయన్న విషయం ఆయనకు తెలియదా అన్నారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలకి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికి లక్ష కోట్లకు పైగా ఖర్చు చేస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం, టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలుగా ఇవ్వలేని రేషన్ కార్డులను కేవలం రెండు సంవత్సరాల కాలంలోనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం కాదు చేర్పులు మార్పుల కార్యక్రమాన్ని పూర్తి చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పెద్ద సంఖ్యలో ఉన్న పేద బిడ్డలు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో ఉచితంగా చదువుకునేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడి వారి కాళ్లపై వాళ్లు నిలదొక్కుకునేలా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం తిరిగి ప్రారంభించింది అన్నారు. 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు మహిళా సంక్షేమాన్ని విస్మరించారని, వడ్డీ లేని రుణాలను పక్కకు పెట్టారని అన్నారు. కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని 15 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసాం అన్నారు. ఓవర్సీస్ స్కాలర్షిప్, ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని, పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 10 లక్షలకు పెంచామని తెలిపారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం రాష్ట్రంలో మొదటి దశలో 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చి శరవేగంగా నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. గత పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్ వన్ పరీక్షలను నిర్వహించలేకపోయింది కానీ మా ప్రభుత్వం రెండు సంవత్సరాల లోపల విజయవంతంగా గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించడమే కాదు ఎన్ని అడ్డంకులు కల్పించిన నియామక పత్రాలు కూడా అందజేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. రెండేళ్ల కాలంలోనే గ్రూప్ టు పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలు కూడా అందించామని 70 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం, ప్రైవేట్ రంగంలో లక్షలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించిందని తెలిపారు.

## బలభీమాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించిన..





సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా:- మహబూబ్ నగర్ జిల్లా, మహ్మదాబాద్ మండలం, చౌదర్పల్లి గ్రామంలో.రూ.6 కోట్ల సొంత ఖర్చుతో బలభీమాంజనేయ స్వామి" వారి దేవాలయాన్ని(రాతి కట్టడంగా) నిర్మిస్తున్న.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఆదివారం దేవాలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తదనంతరం, ఆలయ నిర్మాణ పనులను గురించి సుంకిరెడ్డి మాట్లాడుతూ.ఎంతో చరిత్ర కలిగిన తన ఇష్టదైవం బలభీమాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణం చేసే అవకాశం తనకు రావడం భగవంతుడు తనకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నానని, తనకు ఎంతో ఇష్టమైన స్వామి వారి ఆలయ నిర్మాణం కొన్ని తరాలకు కూడా చెక్కుచెదరని గొప్ప నిర్మాణంగా ఉండాలనే ఉద్దేశంతో రూ.6 కోట్లతో పూర్తి రాతి కట్టడంగా మహాబలిపురం కృష్ణశిలతో నిర్మిస్తున్నానని,దేవాలయాలను పరిరక్షించుకుంటూ,మన సంస్కృతి,సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత అని,ఎంతో చరిత్ర కల్గిన బలభీమాంజనేయ స్వామి వారికి ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని,చుట్టూ పరిసర గ్రామాల ప్రజలందరూ పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలలో పాల్గొని వారికి సేవ చేసుకుంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,ముకుంద,చెన్నయ్య,చంద్రయ్య, గణేష్,వెంకటయ్య లతో పాటు ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్,రఘు,యూసఫ్ బాబా,గణేష్,రమేష్ నాయక్,కొండల్ యాదవ్,శేఖర్, శ్రీను,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలలో అగ్రగామి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: - సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడంలో అగ్రభాగాన నిలిచే సామాజిక సంస్థ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు అన్నారు. ఆదివారం వనస్థలిపురం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన డిస్టిక్ వి 102 ఏ రీజియన్ 2 శ్రీశైల భ్రమరాంబిక సేవ పురస్కార వైభవం సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రీజియన్ పరిధిలోని వాసవి క్లబ్ల ద్వారా చేపట్టిన సామాజిక సేవలను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో సేవలను అందించడం గొప్ప విషయం అన్నారు. సేవలతోనే సార్ధకత లభిస్తుందని రమేష్ బాబు చెప్పారు. సామాజిక సేవ బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని తోటి వారికి సహాయం అందించే గుణం తో మెలగాలని రమేష్ బాబు కోరారు. వాసవి క్లబ్ ఐ ఈ సి ఆఫీసర్ విర దురయ్య మాట్లాడుతూ సేవలకు వన్నె తెచ్చేది వాసవి క్లబ్ లు మాత్రమే అన్నారు.వి 108 ఎలెక్ట్ గవర్నర్ కల్మీచర్ల రమేష్, 102ఏ గవర్నర్ అల్లాడి పరమేశ్, అబ్సర్వర్ నవీన్, కొత్త మాసు రమేష్ , ఉప్పల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ మద్ది శివ నాగేశ్వరరావు, సరస్వతి రీజియన్ పరిధిలోని వాసవి క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలత ఆలయంలో రమేష్ బాబు ప్రత్యేక పూజ నిర్వహించారు.




## యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.



రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 09 ( తోళ్ల గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో ) :-యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం కోదాడ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రామాపురం ఎక్స్ రోడ్ నందు రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా మత్తు బారినబడి జీవితాలను,సర్వనాశన చేసుకుంటున్న యువతకు మరియు ప్రజలకు సందేశాలతో అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్థాలు,మాదకద్రవ్యా లు ఆరోగ్యానికి హానికరమని దీనివల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ పాల్గొని గంజాయి డ్రగ్స్ కు బానిసలు కావడం వల్ల కలిగే అనర్థాలను విచిత్ర వేష ధారణ తో వివరించారు.ఈ సందర్భంగా నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అని నినాదం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూముల అన్యాక్రాంతం పై సీపీఐ రాజీ లేని పోరాటం.



- కోదాడ లో అమరావతి దేవాలయ భూమి లో అక్రమ కట్టడాలు అడ్డుకుంటాం.
- కోదాడ ఖమ్మం రోడ్ లో రహదారి పక్కన ఆలయ భూమి లో అక్రమ కట్టడం.
- మునిసిపల్ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారు.
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, సిపిఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నంబర్ 09 ( తోళ్ల గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ పరిధిలో గల దేవాలయ భూముల అన్యాక్రాంతం పై సిపిఐ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని కోదాడ ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న అమరావతి తమరబండపాలెం బాలాజీ దేవాలయ భూమిలో అక్రమంగా ఇంటిని నిర్మిస్తున్న స్థలాన్ని మీడియా ముందు పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. పూర్వీకుల నుండి అమరావతి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రెండు ఎకరాల 13 కుంటలు, తమ్మర బండ పాలెం, బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి రెండు ఎకరాల 16 గుంటల భూమి ఉ ందన్నారు కాగా గత కొన్నేళ్ల క్రితం ఆక్రమణలకు గురి అయితే సిపిఐ పక్షాన పోరాడి ఆ దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడామన్నారు. కాగా ఇటీవల ఓ వ్యక్తి అమరావతి లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూమిలో అక్రమ నిర్మాణం చేపట్టారన్నారు. ఆలయ భూమిలో మున్సిపల్ అధికారులు ఇంటి నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చారనీ ప్రశ్నించారు. లక్షల రూపాయల విలువ చేసే ఆలయ భూములను ప్రభుత్వం అన్యాక్రాంతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాబోయే రోజుల్లో సిపిఐ పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఆలయ భూములు పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.